క్లుప్తంగా

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



కలిదిండి (కైకలూరు): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణాల పేద మహిళలకు ఉచిత కుట్టు మెషీన్ శిక్షణ కేంద్రాన్ని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ కలిదిండి ఇందిరాకాలనీలో బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ సౌజన్యంతో ఉచిత శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత 25 మంది మహిళలకు ఉచిత కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్ దాసు, తెలుగు నవ గర్జన పార్టీ ఇన్‌చార్జి జి.ఈశ్వర్ పాల్గొన్నారు.

కఠారికి ఘన నివాళులు



గుడివాడ టౌన్: గుడివాడ మాజీ ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణ వర్ధంతి బుధవారం నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్ లోని కఠారి విగ్రహానికి అభిమానులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కఠారి రామ్‌కుమార్, పి.హరికుమార్, కె. రంగప్రసాద్, లాలాలజపతిరాయ్, రమేష్, లోయ శివయ్య, ఎం.శ్రీనివాసచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు బ్రూసెల్లోసిస్ టీకాలు



గుడివాడ టౌన్: పశువుల ద్వారా మనుషులకు సంక్రమించు వ్యాధులలో బ్రూసెల్లోసిస్ వ్యాధి ఒకటని గుడివాడ పశువైద్యశాల ఉప సంచాలకులు డాక్టర్ పరుచూరి రత్నశ్రీ అన్నారు. బుధవారం స్థానిక పశువుల ఆస్పత్రిలో లేగదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల నుంచి మనుషులకు ఎక్కువగా సంక్రమిస్తుందన్నారు. కావున బ్యాక్టీరియా మనుషులలోకి వెళ్లకుండా పాలను కాచి తాగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సి. శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.హరికృష్ణ, డాక్టర్ వై.రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ శిఖర పునఃప్రతిష్ట



మొవ్వ: మొవ్వ గ్రామంలో డాక్టర్ మండవ సుబ్బారావు, బాలత్రిపుర సుందరి దంపతులు నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ శిఖర పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ మండవ వేణుగోపాల్ దంపతులు, మండవ రవికుమార్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

మినుము సాగుపై అవగాహన

గుడ్లవల్లేరు: మినుము సాగుపై అవగాహన కల్పించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతుల చెంతకు వస్తున్నామని ఏఓ ఎల్.సునీల్ తెలిపారు. పురిటిపాడులోని రైతులకు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధ సంస్థల పథకాలపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని ఏఈఓ పేర్కొన్నారు. మినుము పంట యాజమాన్యంపై వ్యవసాయ శాస్త్రవేత్త బి.నవీన్ రైతులకు అవగాహనా సదస్సును చేపట్టారు. గ్రామ సర్పంచ్ కాగిత నరేంద్ర పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి తనిఖీ



గుడివాడ టౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కమిషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ వాకాటి కరుణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వివిధ శాఖలలో పర్యటించి రోగులు, ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వసతులుపై సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవిని అడిగి తెలుసుకున్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు పీహెచ్‌సీలో కాన్పులను పెంచాలని వైద్యులు, వైద్య సిబ్బందిని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వాకాటి కరుణ ఆదేశించారు. బుధవారం ఆమె గుడ్లవల్లేరు పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

విన్నకోట పోస్టాఫీసులో

సొమ్ము గోల్‌మాల్

- నిందితుడు రాజా నుంచి రూ.17.50 లక్షల వసూలు
- దొంగిలించిన సొమ్ము రూ.40 లక్షల పైమాటే
- ఆందోళనలో ఖాతాదారులు





విన్నకోట సబ్ పోస్టాఫీసు

గుడ్లవల్లేరు: ఖాతాదారుల నమ్మకాన్ని ఒక సబ్ పోస్టాఫీసులో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగి సొమ్ము చేసుకున్నాడు. తన భార్య గ్రామస్తుల్లో సంపాదించుకున్న విశ్వాసాన్ని అదునుగా చేసుకుని కేవలం మూడు నెలల్లోనే దాదాపు రూ.40లక్షల సొమ్మును గోల్‌మాల్ చేశాడు ఆ ప్రబుద్ధుడు. వివరాలిలా ఉన్నాయి. గుడ్లవల్లేరు మండలం విన్నకోట పోస్టాఫీసులో 1,482 మంది ఖాతాదారులకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ అయింది. ఆ పోస్టాఫీసులోనే పని చేస్తున్న ఈడే రాజా ఈ చోరీకి పాల్పడ్డాడు. పోస్టల్ అధికారుల కథనం మేరకు ఏబీపీఎం కాగిత వరుణ్మయి ఏళ్ల తరబడి పర్మినెంట్ జాబ్‌లో ఈ పోస్టాఫీసులో పని చేస్తున్నారు. వివాహం అనంతరం తన భర్త ఈడే రాజాకు బీపీఎంగా తాత్కాలిక ఉద్యోగం ఇవ్వాలంటూ ఉన్నతాధికారులను కోరగా వారు రాజాను బీపీఎంగా ఇక్కడే నియమించారు. ఈ కార్యాలయంలో భార్యా భర్తలు ఇద్దరే ఉద్యోగులు కావటంతో రాజాలో దురాలోచన మొదలైంది. గ్రామస్తులకు వరుణ్మయిపై ఉన్న అపారనమ్మకాన్ని గమనించాడు. ఈ నేపథ్యంలోనే ఆమెకు టైఫాయిడ్ వచ్చి రెండు నెలలు ఇంటి పట్టునే ఉండవలసిన పరిస్థితి వచ్చింది. ఇది రాజా దురాలోచన అమలు చేయడానికి కలసివచ్చింది. ఖాతాదారుల నుంచి కలెక్షన్ మొదలుపెట్టాడు. ఖాతాదారులు తమ గడువు తీరిన డిపాజిట్లను తిరిగి డిపాజిట్ చేయకుండా విత్‌డ్రాలపై ఖాతాదారులతో సంతకాలు చేయించేవాడు. ఆ సొమ్మును డ్రా చేసి తన జల్సాలకు వాడుకుంటూ వచ్చాడు. కొంతమంది ఖాతాదారులకు ఆన్‌లైన్‌లో చెల్లించకుండా వారి పాసు పుస్తకాలపై మాత్రమే జమ చేసినట్లు రాసేవాడు. నిరక్ష్యరాస్యులకైతే పాసు పుస్తకాలపై కూడా జమ చేయకుండా ఎగవేసేవాడు. ఇతనిపై అనుమానం వచ్చిన కొంతమంది వినియోగదారులు ఏలూరు జిల్లా ముదినేపల్లి పరిధిలో విన్నకోట పోస్టాఫీసు ఉండటంతో అక్కడికి వెళ్లారు. పాసు పుస్తకాలతో పాటు డిపాజిట్లు ఆన్‌లైన్‌లో జమ కాలేదని అక్కడి అధికారులు నిర్ధారించారు. దీంతో బీపీఎం రాజా బండారం బట్టబయలైంది. వెంటనే విచారణ చేయాలని ఉన్నతాధికారుల నుంచి గుడివాడ పోస్టల్ అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అధికారులు విన్నకోట పోస్టాఫీసుకు చేరుకున్నారు. ఈ పోస్టాఫీసుకు చెందిన పురిటిపాడు, చినగొన్నూరు, కట్టవానిచెరువు, విన్నకోట గ్రామాల్లోని పాసు పుస్తకాలను తనిఖీ చేశారు. మొత్తం 1,482 పుస్తకాల్లో 718 పుస్తకాలను తనిఖీ చేసేసరికే రూ.17.50 లక్షల అవినీతి తేలింది. నిందితుడు రాజా నుంచి ఇప్పటికే ఆ రూ.17.50 లక్షల సొమ్మును అధికారులు రికవరీ చేశారు. ఇంకా తవ్వే కొద్దీ అవినీతి బయట పడనుంది. బీపీఎం రాజా దొంగిలించిన సొమ్ము రూ.40లక్షల పైమాటే ఉంటుందని బాధితులు ఆరోపిస్తున్నారు. నెల రోజుల్లో విచారణ చేసి నిందితుని నుంచి పూర్తి స్థాయిలో దొంగిలించిన సొమ్మును రికవరీ చేయనున్నామని అధికారులు చెబుతున్నారు.

మా కష్టాన్ని దోచుకున్నాడు



రూ.7,500 పోస్టాఫీసులో దాచుకుందామనుకుంటే ఆన్‌లైన్ ద్వారా పంపించామని సంతకాలు తీసుకుని జేబులో వేసుకున్నాడు. నా వంటి బాధితులు వెయ్యి మందికి పైగా ఉన్నారు. పోస్టాఫీసులోనే మోసం జరిగితే ఇంకెక్కడ దాచుకోవాలి.

– తమ్మిశెట్టి నాగజ్యోతి, బాధితురాలు, విన్నకోట

నెల రోజుల్లో ఖాతాదారులకు న్యాయం



నెల రోజుల్లో ఖాతాదారులందరికీ న్యాయం చేస్తాం. ఇప్పటికే రూ.17.50 లక్షలు నిందితుని నుంచి వసూలు చేశాం. ఎంత దొంగిలించబడిందో విచారణ పూర్తయ్యాకే గాని తెలుస్తుంది. విచారణ పూర్తయ్యాక మిగిలిన సొమ్మును కూడా వసూలు చేస్తాం.

– చల్లా అప్పారావు, గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం



పశువులకు వైద్య సేవలందిస్తున్న సిబ్బంది, పక్కన సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, వైద్యుడు హనుమంతరావు

గుడివాడరూరల్: పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు(గుడ్లవల్లేరు) డాక్టర్ ఎ.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లిలో లయన్స్‌క్లబ్ సహకారంతో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 58 పశువులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందించారు. పశు వైద్యులు చింతయ్య, హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి న్యాయం చేయాలని ధర్నా



సంధ్యా ఆక్వా ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

కురుమద్దాలి(పామర్రు): పామర్రు ఎలక్ట్రికల్, బిల్డింగ్ వర్కర్స్, ఆటోమొబైల్ కార్మికులు మండలంలోని కురుమద్దాలి సంధ్యా ఆక్వా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా ఆ కంపెనీ ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన కంపెనీ కార్మికుడు కొడాలి శ్రీనివాసరావు ఈటీపీ ప్లాంట్‌లో పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గాయాలపాలయ్యాడని తెలిపారు. శనివారం కంపెనీ అధికారులతో చర్చలు జరిపితే బాధితుడికి వైద్య ఖర్చులు, కుటుంబ ఆసరాకు కొంత నగదు ఇస్తామని చెప్పారని తెలిపారు. ఇంత వరకు ఏ విధమైన సాయం చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం స్పందించి బాధిత కార్మికునికి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. అప్పటి వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి గంగాధర ప్రసాద్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు అప్పారావు, రామ్మోహన్, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సునీల్ కుమార్, మహేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు.

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు



రైతులతో మాట్లాడుతున్న డెప్యూటీ డైరెక్టర్ జ్యోతి రమణి

గుడివాడరూరల్: మేలైన విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టర్ కె.జ్యోతిరమణి పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలసి పంట పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సొంతంగా విత్తనాలను తయారు చేసుకునే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధిపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఓ అనంతలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, బి.పద్మజ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం బొడ్డపాడులో బుధవారం రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కుసుమ కుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ప్రారంభించారు. ఏఓ నాగేశ్వరరావు, సుబ్బారావు, పరశురాం, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు, మాజీసర్పంచ్ నిమ్మగడ్డ సీతారాం, వెంకటరత్నం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

డంప్‌యార్డులో మంటలు

గుడివాడ టౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని మున్సిపల్ డంప్‌యార్డులో బుధవారం మంటలు లేచాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలకు అదుపుచేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంటలు చెలరేగడం వలన వాయు కాలుష్యం ఏర్పడి పరిసర ప్రాంత ప్రజలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారన్నారు. తక్షణమే స్పందించి మంటలను అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బందికి అసిస్టెంట్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

బీమాతో ప్రయోజనాలు

ముదినేపల్లి రూరల్: పంటల బీమాతో రైతులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయని ఏఓ బి.వి.వేణుమాధవ్ అన్నారు. మండలంలోని దేవపూడి, ఊటుకూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో మినుము సాగు చేసే రైతులు ఎకరానికి రూ.60 వంతున బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పురుగుల వల్ల పంట నష్టపోతే పరిహారం పొందవచ్చని చెప్పారు. మినుము పైరులో బంగారు తీగ నివారణకు పెండిమిథాలిన్ మందు ఎకరానికి రెండు లీటర్ల వంతున ఇసుకలో కలిపి చల్లుకోవాలన్నారు. కార్యక్రమాల్లో మండల పశు వైద్యాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుడివాడరూరల్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ హౌసింగ్ ఈఈ గుమ్మడి రత్నశ్రీ అన్నారు. మండలంలోని బొమ్ములూరులో ఆవాస్ యోజన–గ్రామీణ పథకం కార్యక్రమంలో భాగంగా ఆవాస్ దివస్ వారోత్సవాలను పురస్కరించుకుని ఆ గ్రామంలోని 74 గృహ లబ్ధిదారుల ఇళ్లను అధికారులతో బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను సకాలంలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. హౌసింగ్ డీఈ రామోజీనాయక్ పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలో గురువారం జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 21వ తేదీన ఎన్నికలకు రంగం సిద్ధమైన రైతులకు 23కు వాయిదా వేస్తారనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ ఎన్నికలు ఇప్పట్లో జరగవనే ఊహాగానాలు రైతుల నుంచి వస్తున్నాయి.

ఉచిత మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు: స్థానిక వీటీఎస్ఆర్ అండ్ ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థులకు కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కేఆర్‌జీ శేషుకుమార్ ఉచితంగా సబ్జెక్టు పుస్తకాలను బుధవారం అందజేశారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టేట్ ఓఎస్‌డీ డాక్టర్ వెలగా జోషి చేతులు మీదుగా పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ రవి, మాధవి, ప్రభావతి, శ్రీనివాసులరెడ్డి, సునీత పాల్గొన్నారు.

ఉత్తమ లయన్స్ చైర్మన్‌గా శశికళ

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు చైర్మన్ నిమ్మగడ్డ శశికళ ఉత్తమ చైర్మన్‌గా అవార్డును అందుకున్నారు. ఈ విషయాన్ని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ బుధవారం విలేకరులు తెలిపారు. జిల్లాలోనే గుడ్లవల్లేరు క్లబ్ పరిధిలో విశిష్టమైన సేవలు అందిస్తున్న శశికళకు లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి మంగళవారం రాత్రి విజయవాడలో జరిగిన జిల్లా లయన్స్ సమావేశంలో అవార్డును ఇచ్చారని తెలిపారు.

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి



ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మానవత సభ్యులు

కైకలూరు: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఇంటి వద్ద తల్లిదండ్రులే గుర్తించి ప్రోత్సహించాలని ప్రొఫెసర్ సుదాబత్తిన విజయ్‌కుమార్ సూచించారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కైకలూరు నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై బుధవారం మాట్లాడారు. పదో తరగతి ఉత్తీర్ణ విద్యార్థులు సబ్జెక్టులను ఎంచుకునే విధానంలో ప్రతిభ పాత్ర అత్యంత కీలకమన్నారు. అదే భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సంస్థ తరఫున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ కొండ్రెడ్డి చిట్టెమ్మ, సంస్థ సభ్యులు గుర్రం శ్యామ్, రామాంజనేయులు, చింతపల్లి జయప్రకాష్, జమీల్ అహ్మద్, సూర్యప్రభ, కనకదుర్గ, ప్రిన్సిపాల్ శాంతి జ్యోతి, హెచ్ఎం ఫాతిమా పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

మండవల్లి: మహిళా సాధికారతే లక్ష్యంగా మిషన్ శక్తి పథకం అమలు చేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటనాగలక్ష్మి అన్నారు. మిషన్‌శక్తి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడ్ టచ్–బ్యాడ్ టచ్, మహిళలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కల్పించారు. పోషకాలు ఎక్కువగా ఉన్న మిల్లెట్స్‌ను తింటే ఆరోగ్యంగా జీవించగలమని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి

ముదినేపల్లి రూరల్: జిల్లాలో పాల రైతుల సంక్షేమానికి కృష్ణామిల్క్ యూనియన్ కృషిచేస్తున్నట్లు చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. మండలంలోని వడాలి, గురజ గ్రామాల్లో పాడి రైతులు మండలంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. వడాలికి చెందిన పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి పరసా రాంబాబు అనారోగ్యంతో మృతిచెందగా యూనియన్ తరఫున బీమా చెక్కును అందజేశారు. సమావేశంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, టీడీపీ నాయకుడు నరసింహారావు, సంఘాల అధ్యక్షులు, రైతులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



మోటూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయాధికారి గొట్టిపాటి, ఉపసర్పంచ్ తాతాజీ



కైకలూరు గ్రంథాలయంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ విఠల్‌రావు

గుడివాడరూరల్: గ్రంథాలయాల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోటూరు గ్రంథాలయ అధికారి గొట్టిపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని మోటూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు గ్రామ ఉప సర్పంచ్ ఇమ్మడి తాతాజీ, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావులు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయ పతనం అలవర్చుకోవాలి

కైకలూరు: విద్యార్థి దశ నుంచి ప్రతిఒక్కరూ గ్రంథాలయ పఠనం అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం హైకోర్టు న్యాయవాది రుద్రపాక రత్నారావు అధ్యక్షతన నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో విజేతలకు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారితో కలిసి బహుమతులు అందించారు. వెలంపేట స్కూల్ టీచర్ డి.ప్రసాద్ తెలుగు సాహిత్య పద్యాలతో ఆకట్టుకున్నారు.

కలిదిండిలో..

కలిదిండి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో ముఖ్యఅతిథిగా తహసీల్దారు ఎల్‌వీఎస్ రామకృష్ణ హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు. గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు, త్రివేణి, అమీర్ సుల్తానా, నీలపాల దీప్తి, నీలి మాధవి, సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

ముదినేపల్లి రూరల్: గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు బుధవారం బహుమతుల ప్రదానం చేశారు. క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీడీఓ రామకృష్ణ, టూరిజం డెవలప్‌మెంట్ డైరెక్టర్ కొడాలి వినోద్, టీడీపీ నాయకుడు వీరమల్లు నరసింహారావు, ఎస్ఐ వీఎన్ వీరభద్రరావు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి ఎం.శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని అగినపర్రు, పమిడిముక్కల, మేడూరు, పెనుమత్స, కపిలేశ్వరపురం, గురజాడ శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు సభను బుధవారం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సునీత, దాత లింగమనేని బాబూరావు, గ్రంథపాలకుడు షరీఫ్ పాల్గొన్నారు. కపిలేశ్వరపురంలో జరిగిన సభలో హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, గ్రంథపాలకుడు వెనిగళ్ల ప్రతాప్, పెనుమత్సలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అచ్చమాంబ, గ్రంథపాలకుడు సుబ్బారావు, గురజాడలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుకుర్‌ఖాన్ పాల్గొన్నారు.

పామర్రులో..

జమీగొల్వేపల్లి(పామర్రు): గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు యర్నేని అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో బుధవారం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఉషారాణి, మహిళా మండలి అధ్యక్షురాలు ఉషాదేవి, గ్రంథాలయాధికారి నాగసురేష్ పాల్గొన్నారు. పామర్రులో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయని గ్రంథాలయాధికారి ఝాన్సీరాణి పేర్కొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు పామర్రు ఎంఈవో–2 పద్మవాణి బహుమతులను అందజేశారు. .

గుడివాడలో..

గుడివాడ టౌన్: వారం రోజులుగా జరిగిన గ్రంథాలయాల వారోత్సవాల్లో వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విజేతలకు బహుమతులు బుధవారం అందజేసినట్లు స్థానిక గ్రంథాలయాధికారి బి. వెంకటరమణ తెలిపారు. మండల విద్యాశాఖాధికారి బి.బాలాజి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు, డీఆర్‌బీ ప్రసాదు, రాజ్యలక్ష్మి, సీహెచ్ రూప, ప్రవల్లిక పాల్గొన్నారు.

పుస్తకాలు చదివితేనే విజ్ఞానం

మొవ్వ: పుస్తకాలు చదవటం ద్వారానే విజ్ఞానం వికసిస్తుందని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధ రాజు పేర్కొన్నారు. మొవ్వ తృతీయశ్రేణి గ్రంథాలయంలోవారోత్సవాల సభ బుధవారం గ్రంథాలయాధికారి కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు.



ముదినేపల్లి గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు



జమీగొల్వేపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న అరవింద్‌బాబు

అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

గుడివాడరూరల్: విద్యార్థినులపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ శక్తిటీం పోలీసులు గూడపాటి శిరీష, నాగమణి అన్నారు. పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఆకతాయి చర్యలను కట్టడి చేసేందుకు తమ శక్తి టీమ్స్ ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే 112కు ఫిర్యాదు చేస్తే వెంటనే తాము స్పందించి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

క్లుప్తంగా

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



కలిదిండి (కైకలూరు): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రవర్ణాల పేద మహిళలకు ఉచిత కుట్టు మెషీన్ శిక్షణ కేంద్రాన్ని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ కలిదిండి ఇందిరాకాలనీలో బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ సౌజన్యంతో ఉచిత శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత 25 మంది మహిళలకు ఉచిత కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్ దాసు, తెలుగు నవ గర్జన పార్టీ ఇన్‌చార్జి జి.ఈశ్వర్ పాల్గొన్నారు.

కఠారికి ఘన నివాళులు



గుడివాడ టౌన్: గుడివాడ మాజీ ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణ వర్ధంతి బుధవారం నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్ లోని కఠారి విగ్రహానికి అభిమానులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కఠారి రామ్‌కుమార్, పి.హరికుమార్, కె. రంగప్రసాద్, లాలాలజపతిరాయ్, రమేష్, లోయ శివయ్య, ఎం.శ్రీనివాసచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు బ్రూసెల్లోసిస్ టీకాలు



గుడివాడ టౌన్: పశువుల ద్వారా మనుషులకు సంక్రమించు వ్యాధులలో బ్రూసెల్లోసిస్ వ్యాధి ఒకటని గుడివాడ పశువైద్యశాల ఉప సంచాలకులు డాక్టర్ పరుచూరి రత్నశ్రీ అన్నారు. బుధవారం స్థానిక పశువుల ఆస్పత్రిలో లేగదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల నుంచి మనుషులకు ఎక్కువగా సంక్రమిస్తుందన్నారు. కావున బ్యాక్టీరియా మనుషులలోకి వెళ్లకుండా పాలను కాచి తాగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సి. శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్.హరికృష్ణ, డాక్టర్ వై.రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ శిఖర పునఃప్రతిష్ట



మొవ్వ: మొవ్వ గ్రామంలో డాక్టర్ మండవ సుబ్బారావు, బాలత్రిపుర సుందరి దంపతులు నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ శిఖర పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ మండవ వేణుగోపాల్ దంపతులు, మండవ రవికుమార్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

మినుము సాగుపై అవగాహన

గుడ్లవల్లేరు: మినుము సాగుపై అవగాహన కల్పించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతుల చెంతకు వస్తున్నామని ఏఓ సునీల్ తెలిపారు. పురిటిపాడులోని రైతులకు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధ సంస్థల పథకాలపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని ఏఈ పేర్కొన్నారు. మినుము పంట యాజమాన్యంపై వ్యవసాయ శాస్త్రవేత్త బి.నవీన్ రైతులకు అవగాహనా సదస్సును చేపట్టారు. గ్రామ సర్పంచ్ కాగిత నరేంద్ర పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి తనిఖీ



గుడివాడ టౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కమిషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ వాకాటి కరుణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వివిధ శాఖలలో పర్యటించి రోగులు, ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వసతులుపై సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవిని అడిగి తెలుసుకున్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు పీహెచ్‌సీలో కాన్పులను పెంచాలని వైద్యులు, వైద్య సిబ్బందిని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వాకాటి కరుణ ఆదేశించారు. బుధవారం ఆమె గుడ్లవల్లేరు పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

విన్నకోట పోస్టాఫీసులో

సొమ్ము గోల్‌మాల్

- నిందితుడు రాజా నుంచి రూ.17.50 లక్షల వసూలు
- దొంగిలించిన సొమ్ము రూ.40 లక్షల పైమాటే
- ఆందోళనలో ఖాతాదారులు





విన్నకోట సబ్ పోస్టాఫీసు

గుడ్లవల్లేరు: ఖాతాదారుల నమ్మకాన్ని ఒక సబ్ పోస్టాఫీసులో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగి సొమ్ము చేసుకున్నాడు. తన భార్య గ్రామస్తుల్లో సంపాదించుకున్న విశ్వాసాన్ని అదునుగా చేసుకుని కేవలం మూడు నెలల్లోనే దాదాపు రూ.40లక్షల సొమ్మును గోల్‌మాల్ చేశాడు ఆ ప్రబుద్ధుడు. వివరాలిలా ఉన్నాయి. గుడ్లవల్లేరు మండలం విన్నకోట పోస్టాఫీసులో 1,482 మంది ఖాతాదారులకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ అయింది. ఆ పోస్టాఫీసులోనే పని చేస్తున్న ఈడే రాజా ఈ చోరీకి పాల్పడ్డాడు. పోస్టల్ అధికారుల కథనం మేరకు ఏబీపీఎం కాగిత వరుణ్మయి ఏళ్ల తరబడి పర్మినెంట్ జాబ్‌లో ఈ పోస్టాఫీసులో పని చేస్తున్నారు. వివాహం అనంతరం తన భర్త ఈడే రాజాకు బీపీఎంగా తాత్కాలిక ఉద్యోగం ఇవ్వాలంటూ ఉన్నతాధికారులను కోరగా వారు రాజాను బీపీఎంగా ఇక్కడే నియమించారు. ఈ కార్యాలయంలో భార్యా భర్తలు ఇద్దరే ఉద్యోగులు కావటంతో రాజాలో దురాలోచన మొదలైంది. గ్రామస్తులకు వరుణ్మయిపై ఉన్న అపారనమ్మకాన్ని గమనించాడు. ఈ నేపథ్యంలోనే ఆమెకు టైఫాయిడ్ వచ్చి రెండు నెలలు ఇంటి పట్టునే ఉండవలసిన పరిస్థితి వచ్చింది. ఇది రాజా దురాలోచన అమలు చేయడానికి కలసివచ్చింది. ఖాతాదారుల నుంచి కలెక్షన్ మొదలుపెట్టాడు. ఖాతాదారులు తమ గడువు తీరిన డిపాజిట్లను తిరిగి డిపాజిట్ చేయకుండా విత్‌డ్రాలపై ఖాతాదారులతో సంతకాలు చేయించేవాడు. ఆ సొమ్మును డ్రా చేసి తన జల్సాలకు వాడుకుంటూ వచ్చాడు. కొంతమంది ఖాతాదారులకు ఆన్‌లైన్‌లో చెల్లించకుండా వారి పాసు పుస్తకాలపై మాత్రమే జమ చేసినట్లు రాసేవాడు. నిరక్ష్యరాస్యులకైతే పాసు పుస్తకాలపై కూడా జమ చేయకుండా ఎగవేసేవాడు. ఇతనిపై అనుమానం వచ్చిన కొంతమంది వినియోగదారులు ఏలూరు జిల్లా ముదినేపల్లి పరిధిలో విన్నకోట పోస్టాఫీసు ఉండటంతో అక్కడికి వెళ్లారు. పాసు పుస్తకాలతో పాటు డిపాజిట్లు ఆన్‌లైన్‌లో జమ కాలేదని అక్కడి అధికారులు నిర్ధారించారు. దీంతో బీపీఎం రాజా బండారం బట్టబయలైంది. వెంటనే విచారణ చేయాలని ఉన్నతాధికారుల నుంచి గుడివాడ పోస్టల్ అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అధికారులు విన్నకోట పోస్టాఫీసుకు చేరుకున్నారు. ఈ పోస్టాఫీసుకు చెందిన పురిటిపాడు, చినగొన్నూరు, కట్టవానిచెరువు, విన్నకోట గ్రామాల్లోని పాసు పుస్తకాలను తనిఖీ చేశారు. మొత్తం 1,482 పుస్తకాల్లో 718 పుస్తకాలను తనిఖీ చేసేసరికే రూ.17.50 లక్షల అవినీతి తేలింది. నిందితుడు రాజా నుంచి ఇప్పటికే ఆ రూ.17.50 లక్షల సొమ్మును అధికారులు రికవరీ చేశారు. ఇంకా తవ్వే కొద్దీ అవినీతి బయట పడనుంది. బీపీఎం రాజా దొంగిలించిన సొమ్ము రూ.40లక్షల పైమాటే ఉంటుందని బాధితులు ఆరోపిస్తున్నారు. నెల రోజుల్లో విచారణ చేసి నిందితుని నుంచి పూర్తి స్థాయిలో దొంగిలించిన సొమ్మును రికవరీ చేయనున్నామని అధికారులు చెబుతున్నారు.

మా కష్టాన్ని దోచుకున్నాడు



రూ.7,500 పోస్టాఫీసులో దాచుకుందామనుకుంటే ఆన్‌లైన్ ద్వారా పంపించామని సంతకాలు తీసుకుని జేబులో వేసుకున్నాడు. నా వంటి బాధితులు వెయ్యి మందికి పైగా ఉన్నారు. పోస్టాఫీసులోనే మోసం జరిగితే ఇంకెక్కడ దాచుకోవాలి.

– తమ్మిశెట్టి నాగజ్యోతి, బాధితురాలు, విన్నకోట

నెల రోజుల్లో ఖాతాదారులకు న్యాయం



నెల రోజుల్లో ఖాతాదారులందరికీ న్యాయం చేస్తాం. ఇప్పటికే రూ.17.50 లక్షలు నిందితుని నుంచి వసూలు చేశాం. ఎంత దొంగిలించబడిందో విచారణ పూర్తయ్యాకే గాని తెలుస్తుంది. విచారణ పూర్తయ్యాక మిగిలిన సొమ్మును కూడా వసూలు చేస్తాం.

– చల్లా అప్పారావు, గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం

గుడివాడరూరల్: పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు(గుడ్లవల్లేరు) డాక్టర్ ఎ.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లిలో లయన్స్‌క్లబ్ సహకారంతో పశు సంవర్థకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 58 పశువులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందించారు. పశు వైద్యులు చింతయ్య, హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆంజనేయులు పాల్గొన్నారు.



పశువులకు వైద్య సేవలందిస్తున్న సిబ్బంది, పక్కన సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, వైద్యుడు హనుమంతరావు

క్షతగాత్రుడికి న్యాయం చేయాలని ధర్నా

కురుమద్దాలి(పామర్రు): పామర్రు ఎలక్ట్రికల్, బిల్డింగ్ వర్కర్స్, ఆటోమొబైల్ కార్మికులు మండలంలోని కురుమద్దాలి సంధ్యా ఆక్వా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా ఆ కంపెనీ ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన కంపెనీ కార్మికుడు కొడాలి శ్రీనివాసరావు ఈటీపీ ప్లాంట్‌లో పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గాయాలపాలయ్యాడని తెలిపారు. శనివారం కంపెనీ అధికారులతో చర్చలు జరిపితే బాధితుడికి వైద్య ఖర్చులు, కుటుంబ ఆసరాకు కొంత నగదు ఇస్తామని చెప్పారని తెలిపారు. ఇంత వరకు ఏ విధమైన సాయం చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం స్పందించి బాధిత కార్మికునికి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. అప్పటి వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి గంగాధర ప్రసాద్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు అప్పారావు, రామ్మోహన్, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సునీల్ కుమార్, మహేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు.



సంధ్యా ఆక్వా ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు

గుడివాడరూరల్: మేలైన విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టర్ కె.జ్యోతిరమణి పేర్కొన్నారు. మండలంలోని శేరీగొల్వేపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలసి పంట పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సొంతంగా విత్తనాలను తయారు చేసుకునే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధిపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఓ అనంతలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, బి.పద్మజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డెప్యూటీ డైరెక్టర్ జ్యోతి రమణి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం బొడ్డపాడులో బుధవారం రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కుసుమ కుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ప్రారంభించారు. ఏఓ నాగేశ్వరరావు, సుబ్బారావు, పరశురాం, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు, మాజీసర్పంచ్ నిమ్మగడ్డ సీతారాం, వెంకటరత్నం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి

ముదినేపల్లి రూరల్: జిల్లాలో పాల రైతుల సంక్షేమానికి కృష్ణామిల్క్ యూనియన్ కృషిచేస్తున్నట్లు చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. మండలంలోని వడాలి, గురజ గ్రామాల్లో పాడి రైతులు మండలంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. వడాలికి చెందిన పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి పరసా రాంబాబు అనారోగ్యంతో మృతిచెందగా యూనియన్ తరఫున బీమా చెక్కును అందజేశారు.

బీమాతో ప్రయోజనాలు

ముదినేపల్లి రూరల్: పంటల బీమాతో రైతులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయని ఏఓ బి.వేణుమాధవ్ అన్నారు. మండలంలోని దేవపూడి, ఊటుకూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో మినుము సాగు చేసే రైతులు ఎకరానికి రూ.60 వంతున బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పురుగుల వల్ల పంట నష్టపోతే పరిహారం పొందవచ్చని చెప్పారు. మినుము పైరులో బంగారు తీగ నివారణకు పెండిమిథాలిన్ మందు ఎకరానికి రెండు లీటర్ల వంతున ఇసుకలో కలిపి చల్లుకోవాలన్నారు. కార్యక్రమాల్లో మండల పశు వైద్యాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుడివాడరూరల్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ హౌసింగ్ ఈఈ గుమ్మడి రత్నశ్రీ అన్నారు. మండలంలోని బొమ్ములూరులో ఆవాస్ యోజన–గ్రామీణ పథకం కార్యక్రమంలో భాగంగా ఆవాస్ దివస్ వారోత్సవాలను పురస్కరించుకుని ఆ గ్రామంలోని 74 గృహ లబ్ధిదారుల ఇళ్లను అధికారులతో బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను సకాలంలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. హౌసింగ్ డీఈ రామోజీనాయక్ పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలో గురువారం జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 21వ తేదీన ఎన్నికలకు రంగం సిద్ధమైన రైతులకు 23కు వాయిదా వేస్తారనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ ఎన్నికలు ఇప్పట్లో జరగవనే ఊహాగానాలు రైతుల నుంచి వస్తున్నాయి.

అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

గుడివాడరూరల్: విద్యార్థినులపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ శక్తిటీం పోలీసులు గూడపాటి శిరీష, నాగమణి అన్నారు. పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఆకతాయి చర్యలను కట్టడి చేసేందుకు తమ శక్తిటీమ్స్ ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే 112కు ఫిర్యాదు చేస్తే వెంటనే తాము స్పందించి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఉత్తమ లయన్స్ చైర్మన్‌గా శశికళ

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు చైర్మన్ నిమ్మగడ్డ శశికళ ఉత్తమ చైర్మన్‌గా అవార్డును అందుకున్నారు. ఈ విషయాన్ని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ బుధవారం విలేకరులు తెలిపారు. గుడ్లవల్లేరు క్లబ్ పరిధిలో విశిష్టమైన సేవలు అందిస్తున్న శశికళకు లయన్స్ జిల్లా గవర్నర్ శేషగిరి మంగళవారం రాత్రి విజయవాడలో జరిగిన జిల్లా లయన్స్ సమావేశంలో అవార్డును ఇచ్చారని తెలిపారు.

ఉచిత మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు: స్థానిక వీటీఎస్ఆర్ అండ్ ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థులకు కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కేఆర్‌జీ శేషుకుమార్ ఉచితంగా సబ్జెక్టు పుస్తకాలను బుధవారం అందజేశారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టేట్ ఓఎస్‌డీ డాక్టర్ వెలగా జోషి చేతులు మీదుగా పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ రవి, మాధవి, ప్రభావతి, శ్రీనివాసులరెడ్డి, సునీత పాల్గొన్నారు.

డంప్‌యార్డులో మంటలు

గుడివాడ టౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని మున్సిపల్ డంప్‌యార్డులో బుధవారం మంటలు లేచాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలకు అదుపుచేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంటలు చెలరేగడం వలన వాయు కాలుష్యం ఏర్పడి పరిసర ప్రాంత ప్రజలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారన్నారు. తక్షణమే స్పందించి మంటలను అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బందికి అసిస్టెంట్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

మహిళా సాధికారతే లక్ష్యం

మండవల్లి: మహిళా సాధికారతే లక్ష్యంగా మిషన్ శక్తి పథకం అమలు చేస్తున్నట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటనాగలక్ష్మి అన్నారు. బుధవారం లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



మోటూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయాధికారి గొట్టిపాటి, ఉపసర్పంచ్ తాతాజీ



అంగలూరులో విజేతలకు బహుమతుల ప్రదానం

గుడివాడరూరల్: గ్రంథాలయాల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోటూరు గ్రంథాలయ అధికారి గొట్టిపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని మోటూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు గ్రామ ఉప సర్పంచ్ ఇమ్మడి తాతాజీ, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావులు బహుమతులు అందజేశారు.

బహుమతుల ప్రదానం

గుడ్లవల్లేరు: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గుడ్లవల్లేరు, అంగలూరు, కౌతవరం గ్రంథాలయాల్లో బుధవారం వారోత్సవాల ముగింపు సభలో బహుమతుల ప్రదానం చేశారు. గ్రంథాలయాధికారులు టి. వాణి, పి.వి.వి.పద్మజ, బి.బాలాజి పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని అగినపర్రు, పమిడిముక్కల, మేడూరు, పెనుమత్స, కపిలేశ్వరపురం, గురజాడ శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు సభను బుధవారం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సునీత, దాత లింగమనేని బాబూరావు, గ్రంథపాలకుడు షరీఫ్ పాల్గొన్నారు. కపిలేశ్వరపురంలో జరిగిన సభలో హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, గ్రంథపాలకుడు వెనిగళ్ల ప్రతాప్, పెనుమత్సలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అచ్చమాంబ, గ్రంథపాలకుడు సుబ్బారావు, గురజాడలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుకుర్‌ఖాన్, కార్యదర్శి భార్గవి, గ్రంథపాలకుడు సాంబశివరావు పాల్గొన్నారు.

పామర్రులో..

జమీగొల్వేపల్లి(పామర్రు): గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు యర్నేని అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో బుధవారం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఉషారాణి, మహిళా మండలి అధ్యక్షురాలు ఉషాదేవి, గ్రంథాలయాధికారి నాగసురేష్ పాల్గొన్నారు. పామర్రులో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయని గ్రంథాలయాధికారి ఝాన్సీరాణి పేర్కొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు పామర్రు ఎంఈవో–2 పద్మవాణి బహుమతులను అందజేశారు. తెలుగు ఉపాధ్యాయుని నాగసుబ్బమ్మ, భవిత కేంద్రం ఐఈఆర్‌టీ మరియన్న పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: వారం రోజులుగా జరిగిన గ్రంథాయాల వారోత్సవాల్లో వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విజేతలకు బహుమతులు బుధవారం అందజేసినట్లు స్థానిక గ్రంథాలయాధికారి బి. వెంకటరమణ తెలిపారు. మండల విద్యాశాఖాధికారి బి.బాలాజీ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు, డీఆర్‌బీ ప్రసాదు, రాజ్యలక్ష్మి, సీహెచ్ రూప, ప్రవల్లిక పాల్గొన్నారు.

పుస్తకాలు చదివితేనే విజ్ఞానం

మొవ్వ: పుస్తకాలు చదవటం ద్వారానే విజ్ఞానం వికసిస్తుందని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధరాజు పేర్కొన్నారు. మొవ్వ తృతీయ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ బుధవారం గ్రంథాలయాధికారి కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్ల విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, ఎంఈఓ లక్ష్మి, హెచ్ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరులో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సునీల్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గ్రంథాలయాధికారి బాబూరావు తెలిపారు.

పెదపారుపూడిలో..

స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ వై.రంగారావు హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, వెటర్నరీ ఏడీ నరసింహారావు, సర్పంచ్ సమీర, హైస్కూల్ హెచ్ఎం భవాని, గ్రంథాలయాకారి ఎంవీఎస్ లక్ష్మి పాల్గొన్నారు.



పమిడిముక్కల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బాబూరావు



జమీగొల్వేపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న అరవింద్‌బాబు

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

కైకలూరు: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఇంటి వద్ద తల్లిదండ్రులే గుర్తించి ప్రోత్సహించాలని ప్రొఫెసర్ సుదాబత్తిన విజయ్‌కుమార్ సూచించారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కైకలూరు నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై బుధవారం మాట్లాడారు. పదో తరగతి ఉత్తీర్ణ విద్యార్థులు సబ్జెక్టులను ఎంచుకునే విధానంలో ప్రతిభ పాత్ర అత్యంత కీలకమన్నారు. అదే భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సంస్థ తరపున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ కొండ్రెడ్డి చిట్టెమ్మ, సంస్థ సభ్యులు గుర్రం శ్యామ్, రామాంజనేయులు, చింతపల్లి జయప్రకాష్, జమీల్ అహ్మద్, సూర్యప్రభ, కనకదుర్గ, ప్రిన్సిపాల్ శాంతి జ్యోతి, హెచ్ఎం ఫాతిమా పాల్గొన్నారు.